ఉపాధి హామీ పనుల పరిశీలన

ఇచ్చోడ(సిరికొండ), ఏప్రిల్ 15 : సిరికొండలో చేపడుతున్న ఉపాధి హామీ పనులను సోమవారం ఏపీవో భీంరావ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పనులు సరైన కొలతతో పని చేయాలని సూచించారు. జాబ్‌కార్డు కలిగిన వారికి 100 రోజులు పని కల్పించాలన్నారు. ఆయన వెంట టీఏ స్వరూప, ఎఫ్ఏ ఈశ్వర్ ఉన్నారు.

అర్హులందరికీ ఉపాధి కల్పిస్తాం

దిలావర్‌పూర్, ఏప్రిల్ 15 : జాబ్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి అడిగిన వెంటనే పనులు కల్పిస్తున్నామని ఏపీవో దివ్యరెడ్డి అన్నారు. దిలావర్‌పూర్, మాడెగాం, కదిలి, లోలం గ్రామాల్లో చేపడుతున్న ఉపాధి హామీ పనులను ఆమె పరిశీలించారు. కూలీలతో మాట్లాడి వారికి పలు సూచనలు చేశారు. ఆమె వెంట సిబ్బంది రమణ, శ్రీనివాస్ ఉన్నారు.

ప్రతి మొక్కను సంరక్షించాలి

ఇచ్చోడ, ఏప్రిల్ 15: నర్సరీల్లో పెంచుతున్న ప్రతి మొక్కను సంరక్షించాలని ఎంపీడీవో లక్ష్మణ్ సూచించారు. సోమవారం ఇచ్చోడ మండలం గేర్జం, ధరంపూరి, కేశవపట్నం గ్రామాల్లో ఏర్పాటు చేసిన నర్సరీలను పరిశీలించారు. వానకాలంలో మొక్కలు నాటేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు. ఆయన వెంట ఉపాధి హామీ సిబ్బంది ఉన్నారు

బోథ్ మండల సర్వసభ్య సమావేశం వాయిదా

బోథ్, ఏప్రిల్ 15 : మండల సర్వసభ్య సమావేశాన్ని వాయిదా వేసినట్లు ఎంపీపీ తుల శ్రీనివాస్, ఎంపీడీవో రమేశ్ తెలిపారు. మంగళవారం సమావేశం నిర్వహించాల్సి ఉండగా ప్రభుత్వ ఉద్యోగులు పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహిస్తున్నందున సమావేశానికి హాజరు కాలేక పోతున్నారని పేర్కొన్నారు. తదుపరి సమావేశం నిర్వహించే తేదీని త్వరలో ప్రకటిస్తామని పేర్కొన్నారు.

పీఆర్టీయూ కార్యవర్గం ఎన్నిక

నార్నూర్, ఏప్రిల్ 15 : మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో జిల్లా అధ్యక్షుడు ఆడే నూర్‌సింగ్ అధ్యక్షతన సోమవారం పీఆర్టీయూ మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారిగా జాదవ్ ప్రకాశ్ వ్యవహరించారు. మండల గౌరవాధ్యక్షుడిగా పవార్ అనిత, మండలాధ్యక్షుడిగా రాథోడ్ రాజ్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా లక్ష్మణ్, జిల్లా అసోసియేట్ జాదవ్ దిగంబర్, మండల మహిళా అధ్యక్షురాలిగా హీరాబాయి, కార్యదర్శిగా రాథోడ్ రాజేంద్రప్రసాద్, రాథోడ్ ప్రమోద్, సీహెచ్ ఈశ్వర్, మండల అసోసియేట్ అధ్యక్షురాలిగా జాదవ్ నిర్మల, కార్యదర్శిగా అశ్విని, ఉపాధ్యక్షులు రాథోడ్ జితేందర్, సుభాష్ ఎన్నికయ్యారు. ఇక్కడ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వీహెచ్‌పీ భజరంగ్‌దళ్ కమిటీల..

బోథ్, ఏప్రిల్ 15 : బోథ్‌లోని దుర్గాదేవి కమిటీ స్థలంలో సోమవారం విశ్వహిందూ పరిషత్, భజరంగ్ దళ్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వీహెచ్‌పీ జిల్లా సహాయ కార్యదర్శి పాలిక్ రమేశ్ తెలిపారు. వీహెచ్‌పీ అధ్యక్షుడిగా గాండ్ల లాలన్‌కుమార్, కార్యదర్శిగా సింగం అంకిత్, సత్సంగ్ ప్రముఖ్‌గా రావుల సుకుమార్, ఉపాధ్యక్షుడిగా సోమన్‌పెల్లి రిషిత్‌కుమార్ ఎన్నికైనట్లు పేర్కొన్నారు. భజరంగ్ దళ్ పట్టణ సంయోజక్‌గా బిట్లింగు సిద్ధార్థ, ఆకడ ప్రముఖ్‌గా మందుల లింగన్న, విద్యార్థి విభాగం ప్రముఖ్‌గా బోళ్ల రాహుల్, సత్సంగ్ ప్రముఖ్‌గా కందుల రాహుల్, సహ సంయోజక్‌గా మవుకార్ సిద్ధు, గోరక్షక్ ప్రముఖ్‌గా కలేరి శేఖర్ ఎన్నికైనట్లు పేర్కొన్నారు. ఈ నెల 17వ తేదీన నిర్వహించనున్న శ్రీరామ నవమి ఉత్సవాల కోసం కమిటీ అధ్యక్షుడిగా పాలిక్ రమేశ్, ఉపాధ్యక్షుడిగా గంగాజి నిఖిల్, ప్రధాన కార్యదర్శిగా కట్టా భూమేశ్, కోశాధికారిగా కూన రాము, ప్రచార కమిటీ, సంప్రదింపుల కమిటీ కన్వీనర్‌గా అనిల్‌కుమార్ ఎన్నికైనట్లు పేర్కొన్నారు.

కరెంట్ షాక్‌తో ఎడ్లు మృతి

ఇచ్చోడ(సిరికొండ), ఏప్రిల్ 15 : సిరికొండ మండలం రిమ్మ గ్రామంలో పెందూర్ జ్యోతిరామ్‌కు చెందిన మూడు ఎడ్లు గ్రామ సమీపంలో సోమవారం కరెంట్ షాక్‌తో మృతి చెందాయి. ఎడ్ల విలువ రూ.లక్షన్నర ఉంటుందని బాధితుడు తెలిపారు. వెంటనే సంబంధిత విద్యుత్ శాఖ, రెవెన్యూ శాఖాధికారులు బాధిత రైతు కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★KFC Hiring P/F Time Jobs in Hyd. SSC Pass, 18 yrs Abv. M&F. 13k with Food & Accom. PF/ Medical/ Bonus/ Incentive. Ph: 9392526486, 9704449461, 8688442326.
NT-136-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

దళారులను నమ్మి మోసపోవద్దు

- తాంసి సీఈవో కేశవ్
- జొన్నల కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

తాంసి, ఏప్రిల్ 15 : జొన్న రైతులకు ప్రభుత్వం అందించే కనీస మద్దతు ధరకు జొన్నలు విక్రయించాలని దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సీఈవో కేశవ్ అన్నారు. సోమవారం మండలకేంద్రంలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో చేపట్టిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రైతులు నాణ్యమైన పంటలను విక్రయించడానికి గ్రామాల వారీగా తీసుకురావాలని సూచించారు. కార్యక్రమంలో సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

తాంసి: జొన్నల కొనుగోళ్లను ప్రారంభిస్తున్న సీఈవో కేశవ్

కుభీర్: జొన్నలు తూకం వేస్తున్న అధికారులు

బోథ్‌లో..

బోథ్, ఏప్రిల్ 15 : బోథ్‌లోని మార్కెట్ కమిటీ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని సీఈవో స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్దతు ధర క్వింటాల్‌కు రూ.3,180 చెల్లించి కొనుగోలు చేస్తామని తెలిపారు. గ్రామల వారీగా కొనుగోళ్ల షెడ్యూల్‌ను ప్రకటిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఏఎంసీ కార్యదర్శి ఎన్ మనోహర్, వ్యవసాయాధికారి వెండి విశ్వామిత్ర, నేరడిగొండ సీఈవో నాగభూషణం, ఏఈవోలు వాజిద్, సంతోష్, ప్రవీణ్, మార్కెట్ కమిటీ, సొసైటీ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.


బోథ్‌లో..

ఇంద్రవెల్లిలో..

ఇంద్రవెల్లి, ఏప్రిల్15: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్క్‌ఫెడ్ శాఖ సహకారంతో పీఏసీఎస్ అధికారులు ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని సోమవారం పీఏసీఎస్, వ్యవసాయ, మార్క్‌ఫెడ్ శాఖ అధికారులతో కలిసి ఏఎంసీ కార్యదర్శి రాజేశ్వర్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఏవో రాథోడ్ గణేశ్, పీఏసీఎస్ సీఈవో ధరమ్‌సింగ్, పీఏసీఎస్ శాఖ అధికారులు సునీల్‌కుమార్, లక్ష్మణ్, సురేశ్, ఏఈవో వీరా, మార్క్‌ఫెడ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

జైనథ్, ఏప్రిల్ 15 : మండలకేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని జిల్లా సహకార సంఘం అధికారి మోహన్ ప్రారంభించారు. కార్యక్రమంలో మార్కెట్ కార్యదర్శి మధుకర్, పీఏసీఎస్, సీఈవో గంగన్న, సహకార సంఘం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కుభీర్, ఏప్రిల్ 15 : ప్రభుత్వం రైతులు పండించిన పంటలకు మద్దతు ధర అందించేందుకు గాను ఏర్పాటు చేస్తున్న కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని సహకార సంఘం కార్యదర్శి ఎగ్గం క్రాంతి కుమార్, ఏఎంసీ కార్యదర్శి గంగన్న కోరారు. సోమవారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన జొన్నల కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఈవో సాయినాథ్, రైతులు, ఏఎంసీ, సహకార సంఘం సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు

ఉట్నూర్, ఏప్రిల్ 15 : ప్రమాదాల నివారణకు ఫైర్ సిబ్బంది ఎల్లవేళలా సిద్ధంగా ఉంటారని ఉట్నూర్ ఫైర్ స్టేషన్ ఇన్‌చార్జి అధికారి రాజలింగు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లో ఫైర్ విన్యాసాలు చేశారు. ప్రమాదాలు జరిగినప్పుడు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. కార్యక్రమంలో సిబ్బంది రమాకాంత్, వేణు, రవీంధర్, మాణిక్‌రావు, ఆంజనేయులు, శ్రీను పాల్గొన్నారు.

భైంసా, ఏప్రిల్, 15 : అగ్నిమాపక వారోత్సవాల సందర్భంగా భైంసాలోని బస్టాండ్ సమీపంలో అగ్నిమాపక విన్యాసాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక సిబ్బంది మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

భైంసా: విన్యాసాలు నిర్వహిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 15 : అగ్ని ప్రమాదాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక శాఖ అధికారి జయంత్ రామ్ అన్నారు. అగ్ని మాపక వారోత్సవాల్లో భాగంగా సోమవారం పట్టణంలోని శివాజీ చౌక్ వద్ద ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్ని మాపక శాఖ అధికారులు శ్రీనివాస్, హుస్సేన్, నవీన్ కుమార్, అజయ్ కుమార్, రాజు, అరుణ్ పాల్గొన్నారు.

కల్తీకల్లు, బెల్ట్ షాపులను అరికట్టాలి

ఎదులాపురం, ఏప్రిల్ 15 : పట్టణం, ఏజెన్సీ,ఆదివాసీ గూడాలలోని కల్తీకల్లు, బెల్ట్ షాపులను వెంటనే అరికట్టాలని తెలంగాణ ప్రజా హక్కుల సాధన సమితి (టీపీహెచ్ఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు విజ్జగిరి నారాయణ డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఇక్కడ టీపీహెచ్ఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి సంతోష్, తులసి, జిల్లా ప్రధాన కార్యదర్శి సురేశ్, కార్యదర్శి కరుణ, సహాయ కార్యదర్శి రాము, అధికారి ప్రతినిధి నీరటి ఉదయ్ కిరణ్ ఉన్నారు.

టిప్పర్ ఢీ కొని ఇద్దరికి గాయాలు

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 15 : మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ సమీపంలో సోమవారం ప్రధాన రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఎస్ఐ సునీల్ వివరాల ప్రకారం... గిన్నేరా గ్రామ పంచాయతీ పరిధిలోని మర్కాగూడ గ్రామానికి చెందిన పెందూర్ సుంగు(30), కడెం మండలం చింతగూడ, అల్లంపల్లికి చెందిన ఆడా శ్రీరాం(22) బైక్‌పై ఉట్నూర్ నుంచి ఇంద్రవెల్లికి వస్తున్నారు. అదే సమయంలో గుడిహత్నూర్ నుంచి జైనూర్ వైపు వెళ్తున్న టిప్పర్ ఢీ కొనడంతో వారికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో సుంగు కాలు విరిగిందని, శ్రీరాంకు తీవ్ర గాయాలయ్యాయని ఎస్ఐ తెలిపారు. ప్రమాదానికి కారణమైన టిప్పర్‌ను పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

బోథ్ ఎమ్మెల్యేకు సన్మానం

ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌ను సన్మానిస్తున్న ఉత్సవ సమితి సభ్యులు

బోథ్, ఏప్రిల్ 15: సాకెర, పార్డి (బీ) గ్రామాలకు చెందిన సేవాలాల్ ఉత్సవ సమితి సభ్యులు సోమవారం నేరడిగొండలో ఎమ్మెల్యే జాదవ్ అనిల్‌ను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో మోహన్ మహారాజ్, జాదవ్ బ్రహ్మ మహారాజ్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ


పరామర్శిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

భైంసా, ఏప్రిల్, 15 : పట్టణంలోని కిసాన్‌గల్లికి చెందిన కుంట రాములు, కుంబసరం సాయినాథ్ ఇటీవల మృతి చెందారు. బాధిత కుటుంబ సభ్యులను సోమవారం ముథోల్ నియోజకవర్గ పార్లమెంట్ ఎన్నికల సమన్వయ కమిటీ సభ్యులు విలాస్ గాదేవార్, డాక్టర్ కిరణ్ కొమ్రేవార్ పరామర్శించారు. వారి వెంట నాయకులు ఎన్నెల అనిల్, దేవీదాస్, రావుల పోశెట్టి, అజీజ్ ఉన్నారు.

ఓటు హక్కును వినియోగించుకోవాలి

గంజాల్‌లో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తున్న పోలీసు సిబ్బంది

సోన్, ఏప్రిల్ 15: పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా ఓటు హక్కును ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని డీఎస్పీ గంగారెడ్డి అన్నారు. సోమవారం సోన్, గంజాల్, కడ్తాల్ గ్రామాల్లో సీఆర్‌పీఎఫ్ సిబ్బందితో కలిసి పోలీసులు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. కార్యక్రమంలో సీఐ నవీన్‌కుమార్, ఎస్ఐలు రవీందర్, విఠల్ చౌహాన్, పోలీసులు పాల్గొన్నారు.

విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

దస్తురాబాద్,ఏప్రిల్ 15 : వేసవిలో విద్యుత్ ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నందున అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఖానాపూర్ ఏడీఏ శ్రీనివాస్ అన్నారు. మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయంలో అధికారులతో, సిబ్బందితో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవిలో ఇబ్బందులకు లేకుండా వినియోగదారులకు, మిషన్ భగీరథకు విద్యుత్ సరఫరా అందించాలని సూచించారు. విద్యుత్ ప్రమాదాలు జరగకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. గృహ జ్యోతిలో అమలు కాని వివరాలు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అందించాలని సూచించారు. సమావేశంలో సబ్ ఇంజినీర్ నాగారాజు, సిబ్బంది సదానందం, చరణ్ దాస్, రాజు, ప్రేమ్, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

ఆదిలాబాద్ రూరల్, ఏప్రిల్ 15: మావల బైపాస్ వద్ద సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖానాపూర్ మండలం గోస్లాపూర్ గ్రామానికి చెందిన మోతి లచ్చన్న (53) అక్కడికక్కడే మృతి చెందాడు. మావల ఎస్ఐ విష్ణు వర్ధన్ వివరాల ప్రకారం.. మోతి లచ్చన్న మూలికలు సేకరించి గ్రామాల్లో అమ్ముతుంటాడు. బైక్‌పై ఆదిలాబాద్ వస్తుండగా మావల బైపాస్ వద్ద వెనుక నుంచి లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, నలుగురు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

రిమ్స్‌ను తనిఖీ చేసిన కలెక్టర్

ఎదులాపురం, ఏప్రిల్ 15 : రిమ్స్‌ను సోమవారం ఆదిలాబాద్ కలెక్టర్ రాజర్షి షా తనిఖీ చేశారు. గిరిజన వైద్య ఆరోగ్య సేవల సహాయక కేంద్రం, వెటర్నిటీ వార్డు, ఐసీయూ గదులను పరిశీలించారు. రిజిస్టర్లను, షిఫ్ట్ వారిగా వైద్యుల విధులను పరిశీలించారు. అనంతరం రోగులతో మాట్లాడి వైద్యం ఎలా ఉంది, సిబ్బంది అందుబాటులో ఉంటున్నారా అని అడి గి తెలుసుకున్నారు. సౌకర్యాలు లేవని, తదితర సమస్యలు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కలెక్టర్ వెంట రిమ్స్ డైరెక్టర్ రాథోడ్ జైసింగ్, వైద్యాధికారులు ఉన్నారు.

ఉదారత చాటుకున్న ఆటో డ్రైవర్లు

బోథ్, ఏప్రిల్ 15 : మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్లు ఉదారత చాటుకున్నారు. ఆటో డ్రైవర్లు మజర్, ఖలీల్, ఫైసల్ బస్టాండ్‌లో సోమవారం వారికి విలువైన ఫోన్ దొరకగా వెంటనే పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ లక్ష్మణ్‌కు అప్పగించారు. పోలీసులు ఫోన్‌ను సంబంధిత వ్యక్తికి వారి సమక్షంలో అందజేశారు.

వడ్డీ వ్యాపారం నిర్వహిస్తే కఠిన చర్యలు

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 15 : ఏజెన్సీలో ఎవరైనా వడ్డీ వ్యాపారం నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సునీల్ హెచ్చరించారు. సోమవారం ఎస్పీ ఆదేశాల మేరకు మండల కేంద్రంలో వడ్డీ వ్యాపారం నిర్వహిస్తున్న జైస్వాల్ రామ్‌అవుతార్, జైస్వాల్ సంతోష్ ఇళ్లలో సోదాలు నిర్వహించారు. వారి ఇంట్లో లభించిన ప్రామిసరీ నోట్లు, ఇతర డాక్యుమెంట్లను పరిశీలించామన్నారు. ఇతరులకు చెందిన ఆస్తుపాస్తులకు సంబంధించిన రాతపూర్వక పత్రాలను వడ్డీ వ్యాపారస్తుల వద్ద ఉంచుకుంటే వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉట్నూర్, మార్చి15 : అధిక వడ్డీలతో ప్రజలను ఇబ్బందుల పాలు చేస్తున్న వారిపై చర్యలు తప్పవని ఉట్నూర్ ఎస్ఐ మనోహర్ అన్నారు. సోమవారం ఉట్నూర్ డివిజన్ కేంద్రంలోని వడ్డీ వ్యాపారులను మందలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్డీ వ్యాపారాల ద్వారా ప్రజలు చాలా మోసపోతున్నారన్నారు. కొందరు తమ ఇంటిని, భార్య తాళి బొట్టును కూడ తాకట్టు పెట్టినట్లు తమకు సమాచారం అందిందన్నారు. ఎస్పీ ఆదేశాల మేరకు ముమ్మరంగా సోదాలు నిర్వహిస్తున్నామన్నారు.

ఇంద్రవెల్లి: వడ్డీ వ్యాపారి ఇంట్లో సోదాలు చేస్తున్న ఎస్ఐ సునీల్

పరీక్షా కేంద్రం తనిఖీ

బోథ్, ఏప్రిల్ 15: బోథ్‌లోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమోన్నత పాఠశాలలోని పరీక్షా కేంద్రాన్ని సోమవారం జీసీడీవో మేస్రం ఛాయ తనిఖీ చేశారు. ఎస్ఏ-2 వార్షిక పరీక్షల మొదటి రోజున ఒకటి నుంచి 9వ తరగతి వరకు నిర్వహిస్తున్న పరీక్షల తీరును పరిశీలించారు. పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ఆమె వెంట ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఉన్నారు.

పకడ్బందీగా పరీక్షలు నిర్వహించాలి

దస్తురాబాద్,ఏప్రిల్ 15 : సమ్మేటివ్ అసైన్మెంట్-2 పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని కాంప్లెక్స్ హెచ్ఎం గంగాధర్ అన్నారు. సోమవారం గొడిసేర్యాల గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికొన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న పరీక్షను పరిశీలించారు. ఆయన వెంట సీఆర్పీ తిరుపతి, ప్రధానోపాధ్యాయుడు మల్లయ్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలి

నార్నూర్, ఏప్రిల్ 15 : విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టాలని ఐటీడీఏ డిప్యూటీ డైరెక్టర్ దిలీప్‌కుమార్ అన్నారు. సోమవారం భీంపూర్ గిరిజన సంక్షేమ ఆశ్రమోన్నత బాలుర పాఠశాలను తనిఖీ చేశారు. వంట గది, పరిసరాల నిర్వహణ, గిడ్డంగిలో సరుకుల నిల్వను పరిశీలించారు. రికార్డులు పరిశీలిస్తూ వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేసవి దృష్ట్యా విద్యార్థులపై దృష్టి పెట్టాలన్నారు. రుచికరమైన భోజనం వడ్డించాలని వార్డెన్‌కు సూచించారు. ఆయన వెంట ఏటీడీవో క్రాంతికుమార్, ప్రధానోపాధ్యాయుడు బిక్కు, ఉపాధ్యాయులు ఉన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

నార్నూర్, ఏప్రిల్ 15 : యువత మత్తు పదార్థాలు, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని నార్నూర్ సీఐ రహీం పాషా సూచించారు. సుంగపూర్ గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. గంజాయి, కల్తీకల్లు వినియోగంతో ద్వారా వ్యక్తులతో పాటు సమాజానికి జరిగే అనర్థాల గురించి వివరించారు. కార్యక్రమంలో నార్నూర్ ఎస్ఐ రవికిరణ్, ఏఎస్ఐ గంగారెడ్డి, పోలీస్ సిబ్బంది, గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

కూలీల సమస్యలు పరిష్కరించాలి

ఎదులాపురం, ఏప్రిల్15 : ఉపాధి హామీ కూలీల సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లంక రాఘవులు అన్నారు. సోమవారం డీఆర్‌డీఏ పీడీ సాయన్నను ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఇక్కడ జిల్లా అధ్యక్షుడు నెల్ల స్వామి, నాయకులు ఆశన్న, పొచ్చక్క ఉన్నారు.

కోతుల బెడద నివారణకు చర్యలు

నిర్మల్ టౌన్, ఏప్రిల్ 15 : కోతుల బెడద నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ అన్నారు. కలెక్టరేట్‌లో సోమవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. పట్టణాలు, గ్రామీణ ప్రాంతాల్లో కోతుల బెడద పెరగడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. మున్సిపల్, అటవీ శాఖ, గ్రామ పంచాయతీ అధికారులు కోతులను పట్టుకుని సంరక్షణ కేంద్రానికి తరలించాలన్నారు. ఈ సమీక్షలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, అధికారులు రాంకిషన్, ధన్‌రాజ్, మున్సిపల్ కమిషనర్లు రాజు, వెంకటేశ్వర్ రావు పాల్గొన్నారు.

సమావేశానికి తరలిరావాలి

కుంటాల, ఏప్రిల్ 15 : ఆదిలాబాద్ పట్టణంలో నిర్వహించే బీఆర్ఎస్ బూత్ స్థాయి కార్యకర్తల సమావేశానికి తరలిరావాలని ఉమ్మడి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, ముథోల్ అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయ కమిటీ సభ్యుడు లోలం శ్యాంసుందర్ పిలుపునిచ్చారు. సోమవారం కల్లూరులో నిర్వహించిన పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. లోక్‌సభ ఎన్నికల సన్నద్ధతపై మాజీమంత్రి కేటీఆర్ మార్గనిర్దేశం చేస్తారని అన్నారు. కావున ముథోల్ నియోజకవర్గ నుంచి కార్యకర్తలు తరలిరావాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ పడకంటి దత్తు, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు దశరథ్ పెంటవార్, నర్సాపూర్ వైస్ఎంపీపీ సుధాకర్, అందకూర్ మాజీ సర్పంచ్ దాసరి కిషన్, మండల ఉపాధ్యక్షులు దత్తు, శ్రీనివాస్, పవార్ రాజు, శివాజీ, చౌహాన్ రాజు, వంశీ, రమేశ్, శ్రీనివాస రావు, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు ఎండి పోకుండా చూడాలి

రేవోజిపేటలో నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో రమేశ్

దస్తురాబాద్, ఏప్రిల్ 15 : నర్సరీలో మొక్కలు ఎండి పోకుండా చూడాలని ఎంపీడీవో రమేశ్ అన్నారు. రేవోజిపేట గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని సోమవారం ఆయన పరిశీలించి పలు సూచనలు చేశారు. లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలని, మొక్కల సంరక్షణకు, వాటి ఎదుగుదలకు అన్ని రకాలు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట ఎంపీవో అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి గోవర్ధన్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజన్న ఉన్నారు.

నర్సరీ పరిశీలన

సోన్, ఏప్రిల్ 15: సోన్ మండలం సంగంపేట్ గ్రామంలో ఏర్పాటు చేసిన నర్సరీని ఎంపీడీవో సురేశ్ సోమవారం పరిశీలించారు. నర్సరీలో పెంచుతున్న మొక్కల వివరాలు అడిగి తెలుసుకొని ఎండాకాలం దృష్ట్యా నీటిని పట్టి సంరక్షించాలని సూచించారు. ఎంపీడీఓ వెంట పంచాయతీ కార్యదర్శి ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం

దస్తురాబాద్,ఏప్రిల్ 15 : బుట్టాపూర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన చలి వేంద్రాన్ని సోమవారం ఎంపీడీవో రమేశ్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీవో అనిల్ కుమార్, పంచాయతీ కార్యదర్శి మల్లేశ్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం

ఎదులాపురం, ఏప్రిల్ 15 : తడిహత్నూర్ జడ్పీ హైస్కూల్ 2005-06 బ్య